తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్
94949 23460

https://epaper.tharangalu.in
RNI. TELTEL / 2022 / 83463
జాతీయ దిన ప్రతిక

# తరంగాలు

Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
11 అక్టోబర్ 2026
సంపుటి 03
సంచిక 362
పేజీలు 8
వెల రూ. 5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh
Epaper: www.tharangalu.in.com



## నాకు 8 నోబెల్స్ రావాల్సింది!: ట్రంప్

వాషింగ్టన్, అక్టోబరు 10: ఈ ఏడాది కూడా తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వకపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ఆక్రోశం వెళ్లగక్కారు. శాంతి పురస్కారం తనకు కాకుండా వేరే వ్యక్తికి ప్రకటించడంపై చిందులు తొక్కారు. తనకు మించిన శాంతి దూత ఈ ప్రపంచంలోనే లేడు అన్నట్టు చెప్పుకునే ట్రంప్.. తన చిరకాల వాంఛ నెరవేరకపోవడంతో నార్వే నోబెల్ కమిటీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను పరిష్కరించిన ప్రతి యుద్ధానికి చూసుకుంటే.. తనకు ఎనిమిది సార్లు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాల్సి

➤ మిగతా 2వ పేజిలో..

## రేపు ఢిల్లీకి సీఎం రేవంత్

### ఇండియా కూటమి మహా ధర్నాలో పాల్గొననున్న ముఖ్యమంత్రి, మంత్రులు

హైదరాబాద్, అక్టోబరు 10 సర్‌ను రద్దు చేసి, సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలనే డిమాండ్‌తో సోమవారం ఢిల్లీలో మహాధర్నా చేపట్టాలని ఇండియా కూటమి నిర్ణయించింది. ధర్నాలో పాల్గొనేందుకు సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ఢిల్లీ బయలుదేరివెళ్లనున్నారు. ఇందులో సీఎంతోపాటు మంత్రులందరూ భాగస్వాములు కానున్నారు. ఎల్‌నినోపై 12న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఉంటుందని తొలుత నిర్ణయించినా.. దీన్ని వాయిదావేశారు. ఢిల్లీ నుంచి సీఎం, మంత్రులు తిరిగొచ్చిన తర్వాతే ఎల్‌నినోపై క్యాబినెట్ సమావేశం జరగనుంది. కాగా, మహాధర్నా నేపథ్యంలో రాష్ట్రంలోని కాంగ్రెస్ శ్రేణులన్నీ ఢిల్లీకి తరలిరావాలని ఏఐసీసీ పిలుపునిచ్చింది. ఈ మేరకు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, సీనియర్ నాయకులందరూ ఆదివారం రాత్రి లేదా సోమవారం ఉదయానికల్లా ఢిల్లీ చేరుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్ కోరారు. దీన్ని అత్యంత ప్రాధాన్యాంశంగా పరిగణించాలని విజ్ఞప్తి చేశారు.

➤ మిగతా 2వ పేజిలో..

## రేడియల్ రోడ్డు-2 టెండర్లు రద్దు చేయండి

- సీఎం రేవంత్‌కు కేటీఆర్ బహిరంగ లేఖ
- ప్రాజెక్టులో భారీ అవకతవకలు జరిగాయని, ప్రభుత్వానికి రూ. 600 కోట్ల నష్టం వాటిల్లుతుందని ఆరోపణ
- తక్కువ కోట్ చేసిన వారిని తప్పించి, ఎక్కువ ధరకు పనులు అప్పగించారని విమర్శ
- టెండర్ల ప్రక్రియపై కాగ్ ఆడిట్, శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్

హైదరాబాద్, అక్టోబరు 10రాష్ట్రంలో చేపట్టిన రేడియల్ రోడ్డు-2 ప్రాజెక్టు టెండర్ల ప్రక్రియలో భారీ అవకతవకలు జరిగాయని, వాటిని తక్షణమే రద్దు చేసి సమగ్ర విచారణ జరిపించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. రూ.3,296 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టులో కావాల్సిన కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చేలా వ్యవహరించారని ఆరోపించారు. ఔటర్ రింగ్ రోడ్డులోని బుద్వేల్ నుంచి కొడంగల్ సమీపంలోని ఎన్‌హెచ్-167ఎన్ వరకు నిర్మించ తలపెట్టిన 81.15 కిలోమీటర్ల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే పనులను ప్యాకేజీలుగా విభజించి, తమకు అనుకూలమైన సంస్థలకు కట్టబెట్టారని కేటీఆర్ తన లేఖలో ఆరోపించారు. తక్కువ ధరకు బిడ్లు దాఖలు చేసిన వారిని అనర్హులుగా ప్రకటించి, అంచనా వ్యయం కంటే ఎక్కువ ధరకు పనులు కేటాయించడం వల్ల ప్రభుత్వ ఖజానాకు సుమారు రూ.600 కోట్ల నష్టం వాటిల్లే ప్రమాదం

➤ మిగతా 2వ పేజిలో..

## ఎల్‌నినో ప్రభావం రాష్ట్రంలో తీవ్రంగా ఉంది..

- పంటలు వేయొద్దు
- తాగడానికి నీళ్లు, కొందామన్నా కరెంటు దొరకడం లేదు
- ఈ స్థితిలో యాసంగి పంటలు వేస్తే దారుణంగా ఉంటుంది
- కావాల్సినన్ని పనిదినాలు కల్పిస్తాం.. అదనపు రేషన్ ఇస్తాం
- రాష్ట్రంలోని రైతులకు విజ్ఞప్తి చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్
- మంత్రులతో భేటీ రోజు రాష్ట్రవ్యాప్తంగా వీడియో కాన్ఫరెన్స్



- 1500 మెగావాట్లు కామన్ పూల్ నుంచి ఇవ్వాలని కేంద్రానికి వినతి
- 60-40 నిష్పత్తిలో రైతులకు పరిహారం అందిద్దామంటూ ప్రతిపాదన
- ఖరీఫ్ పంటల రక్షణకు సంకల్పం.. గ్రామ, రాష్ట్ర కమిటీల ఏర్పాటు
- విద్యుత్తును, నీటిని పొదుపుగా వాడుకోవాలని ప్రజలకు అవగాహన
- సీఎం రేవంత్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమావేశంలో నిర్ణయాలు

➤ 2వ పేజిలో..




## ఎంఎస్ఎంఈల కోసం 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'

- సమస్యల పరిష్కారానికి నెలకోసారి గ్రీవెన్స్ డే: శ్రీధర్ బాబు
- వికసిత్ భారత్ సాధనలో కీలకపాత్ర: కిషన్‌రెడ్డి

హైదరాబాద్, అక్టోబరు 10 : రాష్ట్రంలోని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను (ఎంఎస్ఎంఈ) మరింత బలోపేతం చేసేందుకు ప్రత్యేకంగా 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేస్తామని

➤ మిగతా 2వ పేజిలో..



## ఆ రైళ్లలో సామాన్యులకి నిత్య నరకం

### లగేజీతో పాటు బకెట్లతో నీళ్లు తీసుకెళ్లాల్సిందేనా?

అమరావతి అక్టోబర్10, కొన్ని రైళ్ల మరుగుదొడ్లలో కుళాయిల నుంచి నీళ్లు రాక ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. ముఖ్యంగా విశాఖ నుంచి దూర ప్రాంతాలకు రాకపోకలు సాగించే వాటిల్లో ఈ సమస్య తరచూ తలెత్తుతోంది. కొన్ని బోగీల్లోనే నీరు అందుబాటులో ఉండి కొన్నింటిలో లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో కొందరు నీళ్ల సీసాలు కొనుగోలు చేసి వినియోగించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విశాఖ నుంచి మహబూబ్‌నగర్ (12861) వెళ్లే సూపర్‌ఫాస్టు ఎక్స్‌ప్రెస్‌లో ఇటీవల ప్రయాణికులు నీళ్ల కోసం అవస్థలు పడాల్సి వచ్చింది. ఈ నెల అయిదున విశాఖలో బయలుదేరిన ఈ రైలు అనకాపల్లి దాటక ముందే పలు బోగీల్లోని మరుగుదొడ్లలో తగినంత నీరు లేని విషయం ప్రయాణికులు గుర్తించారు. కనీసం చేతులు కడుక్కోవడానికైనా లేవు. దీంతో అత్యవసరాలు తీర్చుకోవడానికి ఒక బోగీ నుంచి మరో బోగీలోకి తిరగాల్సి వచ్చింది. దీంతో మహిళలు, వృద్ధులు, పిల్లలు చాలా ఇబ్బంది పడ్డారు. కొందరు స్టేషన్లలో నీళ్ల సీసాలు కొనుగోలు చేసి మరీ అవసరాలు తీర్చుకున్నారంటే పరిస్థితి ఎంత దారుణంగా మారిందో అర్థం చేసుకోవచ్చు. చివరికి కొందరు రైల్వే అత్యవసర సేవలకు ఫిర్యాదు చేసి నీళ్లు ఎక్కడ అందుబాటులోకి

➤ మిగతా 2వ పేజిలో..

## నవంబర్ 15 నాటికి ఎన్నికలు పూర్తి



- అభ్యర్థుల గెలుపు బాధ్యత ఇన్‌ఛార్జ్ మంత్రులదే
- స్థానిక ఎన్నికలకు ముఖ్యమంత్రి చంద్రబాబు డెడ్‌లైన్

అమరావతి అక్టోబర్10, స్థానిక ఎన్నికలకు ముఖ్యమంత్రి చంద్రబాబు డెడ్‌లైన్ ఫిక్స్ చేశారు. గెలుపు టార్గెట్ 100 శాతంగా నిర్ణయించారు. నవంబర్ 15 నాటికి ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసి, పాలనపై పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. బీసీ రిజర్వేషన్ల నుంచి కూటమి పార్టీల సమన్వయం వరకు ఎన్నికల వ్యూహంపై కీలక సూచనలు చేశారు. ఎల్‌నినో సవాళ్లను ఎదుర్కొంటూనే నియోజకవర్గాల అభివృద్ధికి నిధుల విడుదలపైనా కీలక ప్రకటన చేశారు. కేబినెట్ భేటీ ముగిశాక సహచర మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చలు జరిపారు. స్థానిక సంస్థల ఎన్నికలే అజెండాగా జరిగిన మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల సన్నద్ధత, బీసీ రిజర్వేషన్లు, రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు, అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రులకు దిశానిర్దేశం చేశారు. ఎన్నికలను మంత్రులు, ఎమ్మెల్యేలు సీరియస్‌గా తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పార్టీ యంత్రాంగాన్ని సమాయత్తం చేయాలని సూచించారు. ఈ ఎన్నికల ద్వారా కొత్త నాయకత్వం తెరపైకి వస్తుందని స్పష్టం చేశారు. కూటమిలోని మూడు పార్టీల మధ్య సమన్వయమే ఎన్నికల్లో కీలకమని చంద్రబాబు స్పష్టం చేశారు. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా మంత్రులు పరస్పరం సంప్రదింపులు జరుపుతూ ముందుకు వెళ్లాలని సూచించారు. కూటమి అభ్యర్థుల

➤ మిగతా 2వ పేజిలో..



## కాంగ్రెస్ 'ఓటు చోరీ' ఆరోపణలను తిప్పికొట్టండి: బీజేపీ శ్రేణులకు రాంచందర్ రావు పిలుపు

- ఎన్నికల కమిషన్ ప్రక్రియ పారదర్శకంగా జరిగిందన్న రాంచందర్ రావు
- వరుస ఓటములతోనే కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందని విమర్శ
- రాజ్యాంగబద్ధ సంస్థలపై బురద చల్లుతున్నారని మండిపాటు

హైదరాబాద్, అక్టోబరు 10 : ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ూ×=) ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న 'ఓటు చోరీ' ఆరోపణలను క్షేత్రస్థాయిలో బలంగా తిప్పికొట్టాల ని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు

➤ మిగతా 2వ పేజిలో..

## ఎంఎస్ఎంఈల కోసం 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. ఈ కేంద్రం ద్వారా 'మేడ్ ఇన్ తెలంగాణ' బ్రాండ్ విశ్వవ్యాప్తమయ్యేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మార్కెట్ అవకాశాలు, పెట్టుబడుల అనుసంధానం తదితర అంశాల్లో ఎం ఎసఎంఈలకు మార్గనిర్దేశం చేస్తామన్నారు. లఘు ఉద్యోగ్ భారతి(తెలంగాణ) ఆధ్వర్యంలో బంజారాహిల్స్‌లోని తాజ్ డెక్కన్‌లో శనివారం నిర్వహించిన 'ఎల్ యూబీ ఎంఎసఎంఈ సౌత్ ఇండియా సమ్మిట్'ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఎంఎస్ఎంఈలు లక్షలాది కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తూ పారిశ్రామికాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాయన్నారు. దేశంలోనే తొలిసారిగా ఎంఎ?సఎంఈ పాలసీని తీసుకొచ్చిన ఘనత తెలంగాణకే దక్కిందన్నారు. క్షేత్రస్థాయిలో ఇవి ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటికి ఆచరణాత్మక పరిష్కారాలు చూపించేందుకు నెలకోసారి ప్రత్యేకంగా గ్రీవెన్స్ డే నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తెలంగాణ ఎంఎ?సఎంఈ ఉత్పత్తులను జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.

2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్య సాధనలో ఎంఎ?సఎంఈలది కీలక పాత్ర అని ఈ కార్యక్రమంలో ముఖ్య అతి?థిగా పాల్గొన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. 'ఎంఎ?సఎంఈలు కేవలం చిన్న పరిశ్రమలు కాదు.. దేశ పారిశ్రామిక రంగానికి బలమైన స్తంభాలు. ఉద్యోగ కల్పనలో, 2047 నాటికి వికసిత్ భారత్‌గా రూపుదిద్దడంలో ఎంఎ?సఎంఈ రంగం కీలకమైన ఇంజన్‌గా వ్యవహరించనుంది. పెద్దపెద్ద పరిశ్రమల ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యం కాదు.. గ్రామాలు, పట్టణాలు, పారిశ్రామిక ప్రాంతాల్లో అనేక ఎంఎ?సఎంఈలు పనిచ్చస్తనే సాధ్యమవుతుంది.' అని అన్నారు.

## కాంగ్రెస్ 'ఓటు చోరీ' ఆరోపణలను తిప్పికొట్టండి: బీజేపీ శ్రేణులకు రాంచందర్ రావు పిలుపు

అనుగుణంగానే ఎన్నికల కమిషన్ (ఈసీ) పారదర్శకంగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసిందని ఆయన స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు, మీడియా ప్యానలిస్టులతో జరిగిన సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడారు. దొంగ ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఖండించారు. వరుస ఎన్నికల్లో ఓటమి పాలవుతున్న కాంగ్రెస్ పార్టీ, రాజ్యాంగబద్ధ సంస్థలపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ చేపట్టిన 'ఓటు చోరీ' ప్రచారాన్ని ప్రజల్లో ఎండగట్టాలని, ప్రజాస్వామ్యంలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. ఓటర్ల జాబితా నుంచి తమ మద్దతుదారుల పేర్లను అక్రమంగా తొలగిస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో రాంచందర్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై కాంగ్రెస్ నేతలు ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు, జాతీయ స్థాయిలో రాష్ట్రపతిని కూడా కలిసి తమ వాదనలు వినిపించారు.

## నాకు 8 నోబెల్స్ రావాల్సింది!: ట్రంప్

ఉందం టూ తనదైన శైలిలో మరోసారి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం సిరాక్యూస్ నగరంలో నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ.. అణ్వాయుధాలు కలిగిన భారత్, పాకిస్థాన్ యుద్ధానికి వెళ్లకుండా నివారించడం ద్వారా తాను 5 కోట్ల మంది ప్రాణాలు కాపాడానని కూడా చెప్పుకొచ్చారు. "మీ అధ్యక్షుడిగా నేను ప్రాతినిధ్యం వహిస్తున్న అమెరికాకు నోబెల్ శాంతి బహుమతి దక్కాల్సి ఉంది. అయితే అది జరగలేదు. ఇది నార్వేపై, అలాగే ఈ అవమానకరమైన, సిగ్గుచేటు నిర్ణ యం తీసుకున్న వారిపై చెరిగిపోని మచ్చగా మిగిలిపోతుంది" అని అన్నారు. ప్రజాస్వామ్య వ్యతిరేకులైన, నిజానికి నాగరికతకు శత్రువులైన కొందరు తీవ్రవాద భావజాలం కలిగిన వ్యక్తుల వల్ల నోబెల్ శాంతి బహుమతి అప్రతిష్టపాలైందని వ్యాఖ్యానించారు. తనకు నార్వే ఈ బహుమతి ఇవ్వలేదనే విషయాన్ని తాను మర్చిపోనని ఆక్రోశించారు. ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి భారతీయ మూలాలు కలిగిన, దక్షిణాఫ్రికాకు చెందిన ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మాజీ చీఫ్ నవనీతం పిళ్లైకు వరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో "యూఎన్‌లో పనిచేసే ఒక ఉదార వ్యక్తికి, నాతో పాటు ఎవరూ ఎప్పుడూ వినని ఒక వ్యక్తికి నోబెల్ బహుమతి ప్రకటించారు' అంటూ ట్రంప్ తన అక్కసు వెళ్లగక్కారు.

## నవంబర్ 15 నాటికి ఎన్నికలు పూర్తి

గెలుపు బాధ్యత ఇన్‌ఛార్జి మంత్రులదేనని తేల్చిచెప్పారు. ఏ ఒక్క స్థానాన్ని కోల్పోవడానికి వీల్లేదని, అన్ని స్థానాల్లోనూ విజయం సాధించేలా సమష్టిగా పనిచేయాలని ఆదేశించారు.

### పార్టీ పరంగా సాధ్యమైనంత ఎక్కువ రిజర్వేషన్లు

బీసీ రిజర్వేషన్ల అంశంపైనా సమావేశంలో చర్చ జరిగింది. రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదికలోని వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు కాకుండా వైఎస్సార్సీపీ అడ్డంకులు సృష్టిస్తోందని చంద్రబాబు విమర్శించారు. గతంలో బీసీలకు అమలైన 34 శాతం రిజర్వేషన్లను జగన్ ప్రభుత్వం తగ్గించిందని, హైకోర్టు కొట్టివేసిన జీవోలపై సుప్రీంకోర్టును ఆశ్రయించలేదని అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్ల కోసం ప్రయత్నిస్తుంటే వైఎస్సార్సీపీ కోర్టును ఆశ్రయించిందని ఆక్షేపించారు. వైఎస్సార్సీపీ న్యాయస్థానాన్ని ఆశ్రయించకుండా ఉంటే బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలయ్యేవని వ్యాఖ్యానించారు. బీసీలకు పార్టీల పరంగా సాధ్యమైనంత ఎక్కువ రిజర్వేషన్లు కల్పించాలని చంద్రబాబు సూచించారు. ఎస్ఐఆర్ తర్వాత వెలువడే ఓటర్ల జాబితా ఆధారంగా ఎన్నికలు నిర్వహించాలని జగన్ కోర్టును ఆశ్రయించడంపై సీఎం విమర్శలు చేశారు. ఓటమి భయంతోనే ఈ విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. జిల్లా పరిషత్‌ల సంఖ్య పెరిగినందున జడ్పీ చైర్మన్ పదవులకు రిజర్వేషన్లు ఖరారు చేసేందుకు కొత్త రోస్టర్ రూపొందించాల్సిన అవసరం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు.

### రాష్ట్రంలో 34 శాతం లోటు వర్షపాతం

ఎల్‌నినో పరిస్థితులపై ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో 34 శాతం లోటు వర్షపాతం ఉన్నప్పటికీ గత ఏడాది నీటిని నిల్వ చేసుకోవడం వల్ల ఈ ఏడాది కొంతవరకు ఇబ్బందుల నుంచి బయటపడగలిగామని వివరించారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలకు అవసరమైన సహాయాన్ని అందించాలని సూచించారు. పాలనలో మంత్రులు మరింత చురుగ్గా వ్యవహరించాలని సీఎం స్పష్టం చేశారు. ప్రేక్షకుల్లా ఉండిపోకుండా కొత్త విషయాలు నేర్చుకుంటూ పాలనా వ్యవహారాలపై పట్టు పెంచుకోవాలని సూచించారు.

# ఎల్‌నినో ప్రభావం రాష్ట్రంలో తీవ్రంగా ఉంది..

హైదరాబాద్, అక్టోబరు 10 : రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. దీనికి అవసరమైన కార్యాచరణను అమలు చేయడానికి సిద్ధమవుతోంది. ముఖ్యంగా, పంటలు, తాగునీరు, విద్యుత్తు వంటి కీలక సమస్యలపై దృష్టి సారించింది. ఈ గడ్డు కాలం నుంచి ఎలా గట్టెక్కాలన్న దానిపై సీరియస్‌గా ఆలోచిస్తోంది. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో

సీఎం రేవంత్ రెడ్డి శనివారం ఎల్‌నినో ప్రభావంపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు ఇచ్చిన క్షేత్రస్థాయి నివేదికలను పరిగణనలోకి తీసుకుని ముఖ్యమంత్రి ఓ నిర్ణయానికి వచ్చారు. ఎల్‌నినోతో రాష్ట్రంలో తీవ్రమైన సంక్షోభం నెలకొందని, ఈ దృష్ట్యా రబీ సీజన్‌లో ఎలాంటి పంటలు వేయవద్దని రైతులకు విజ్ఞప్తి చేయనున్నారు. నిజానికి, ఈనెల 12న ఎల్‌నినో ప్రభావంపై మంత్రులతో సీఎం సమావేశాన్ని నిర్వహించాల్సి ఉంది. కానీ.. అదే రోజు ఏఐసీసీ ఢిల్లీలో నిరసన కార్యక్రమాన్ని చేపడుతోంది. దీనికి సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఎంపీలు, ఇతర కీలక నేతలంతా తరలి వెళ్లనున్నారు. ఫలితంగా, 12న నిర్వహించాల్సిన సమావేశం వాయిదా పడింది. అయినా, సీఎం రేవంత్ త్వరలోనే దానిని నిర్వహించనున్నారు. అదే రోజు 'పంటలు వేయొద్దు' అని రైతులకు సీఎం విజ్ఞప్తి చేయనున్నారు. ఆ రోజు రాష్ట్రవ్యాప్తంగా రైతు వేదికల్లోని రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. '

'ఎల్‌నినో పరిస్థితుల కారణంగా రాష్ట్రంలో తాగడానికి నీళ్లు దొరకడం లేదు. కొందామన్నా విద్యుత్తు దొరకడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో పంటలు వేస్తే.. పరిస్థితులు మరీ దారుణంగా ఉండే ప్రమాదముంది. రబీ సీజన్‌లో పంటలకు నీరు అందకపోవచ్చు. రైతాంగం ఇప్పటికే ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొంటోంది. ఉన్న నీటిని కూడా పంటలకు వినియోగిస్తే తాగునీటికి చాలా సమస్యలు ఎదుర్కొనాల్సి వస్తుంది. మీరు పంటలు వేయకుండా ఉంటే.. ఉన్న నీటిని తాగునీటికి వినియోగిస్తాం. కావాల్సినన్ని రోజులు పని దినాలు కల్పిస్తాం. అదనపు రేషన్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. కానీ... మీరు మాత్రం పంటలు వేయొద్దు" అని సీఎం రేవంత్ వివరించనున్నారు.

### కేంద్ర సహాయం కోసం విజ్ఞప్తి

మంత్రులతో సమావేశాన్ని నిర్వహించే రోజే.. సహాయం కోసం కేంద్రానికి కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేయనున్నారు. రాష్ట్రంలో రబీ పంటలను రైతులు సాగు చేయడం లేదని, ఈ దృష్ట్యా అన్ని రకాలుగా ఆదుకోవాలని కేంద్రాన్ని కోరనున్నారు. ముఖ్యంగా.. రాష్ట్రంలో తీవ్రమైన విద్యుత్తు సమస్య నెలకొంటున్నందున కామన్ పూల్ కింద రాష్ట్రానికి 1500 మెగావాట్ల విద్యుత్తును అందించాలని డిమాండ్ చేయనున్నారు. రబీ సీజన్‌లో రైతులు పంటలు వేసే అవకాశం లేనందున.. ఆ నష్టాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భరించాలంటూ కేంద్రం దృష్టికి తీసుకెళ్లనున్నారు. పరిహారం కింద కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులు భరించేలా చూడ్దామంటూ విజ్ఞప్తి చేయనున్నారు. ఇందుకోసం అఖిలపక్ష నేతలను ఢిల్లీకి తీసుకెళ్లే ఆలోచన ఉన్నట్లు సమాచారం.

### పంటల రక్షణకు గ్రామ కమిటీలు

ప్రస్తుత ఖరీఫ్ పంటలను పరిరక్షించడానికి గ్రామ స్థాయిలో కమిటీలు వేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతు సంఘాలు, స్వయం సహాయక మహిళా సంఘాల (ఎస్‌హెచ్‌జీ) సభ్యులతో ఈ కమిటీలను వేస్తారు. ఖరీఫ్ పంటలు మరో రెండు నెలల్లో చేతికి రానున్నాయి. ఇప్పుడు నీటి ఆవశ్యకత చాలా ఉంది. అందుకే, ఉన్న నీటిని పొదుపుగా ఎలా వాడుకోవాలన్న దానిపై ఈ కమిటీలు గ్రామాల్లో సూచనలు, సలహాలు ఇస్తాయి. అదే రకంగా రాష్ట్రంలో మంత్రులు, ఉన్నతాధికారులతో రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తారు. ఈ కమిటీ రబీ పంటలను వేయకుండా రైతులకు సూచనలు చేస్తుంది.

### తక్షణ చర్యలకు ప్రణాళికలు ఇవ్వండి: సీఎం

ఎల్‌నినో ప్రభావంతో అంతర్జాతీయంగా సంక్షోభ పరిస్థితులు తలెత్తుతున్న నేపథ్యంలో రాష్ట్రంలో తక్షణ చర్యలకు అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భవిష్యత్తులో తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి ఉండటంతో చేపట్టాల్సిన కార్యాచరణపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా తాగు, సాగు నీరు, వ్యవసాయం, విద్యుత్తు సమస్యల విషయంలో సరైన కార్యాచరణ ప్రణాళికను రూపొందించాల్సిందేనని స్పష్టం చేశారు. "ఎల్‌నినో ప్రభావంతో రాబోయే సంక్షోభాన్ని ముందుగా గుర్తించకపోతే భవిష్యత్తులో తీవ్రమైన సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ప్రజలను అప్రమత్తం చేసి అవగాహన కల్పించాలి. రాబోయే 8 నెలలు కీలకం. ప్రతి కార్యాచరణలో ప్రజలను భాగస్వాములను చేయాలి. రాబోయే రోజుల్లో విద్యుత్తు సమస్య తీవ్రతరమయ్యే ప్రమాదం ఉంది. అవసరమైన విద్యుత్తు కొనుగోలుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేయడానికైనా సిద్ధంగా ఉంది. కానీ... మార్కెట్‌లో విద్యుత్తు అందుబాటులో లేదు. అందుకే అందుబాటులో ఉన్న విద్యుత్తును పొదుపుగా వాడుకోవాలి. విద్యుత్తు ఆధారిత పనులను సాధ్యమైనంత వరకు తాత్కాలికంగా వాయిదా వేయండి. ఎల్‌నినో ప్రభావంపై సినిమా, మీడియా, కళాజాతలతోపాటు వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించండి" అని సూచించారు. ఖరీఫ్ పంట చేతికొచ్చే వరకు నీటి కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. భవిష్యత్తులో నీటి సమస్య తీవ్రతరం కాకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.

### త్వరలో మంత్రులతో ప్రత్యేక సమావేశం

రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులపై త్వరలో మంత్రులతో ప్రత్యేక సమావేశంలో చర్చించనున్నట్లు సీఎం తెలిపారు. వర్షపాతం తగ్గిన ప్రాంతాల్లో పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ప్రభుత్వం చేపట్టాల్సిన తక్షణ చర్యలపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకోనున్నట్లు చెప్పారు. "రాష్ట్రంలో దాదాపు 215 మండలాల్లో వర్షాభావ పరిస్థితులున్నాయి. కరువు మండలాల ప్రకటనతోపాటు తగినంత ఆర్థిక సాయాన్ని అందించాల్సి ఉంది. దీనిపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి విజ్ఞప్తి చేసింది. రూ.20 వేల కోట్ల ప్రత్యేక ప్యాకేజీని కేటాయించాలని కోరింది" అని గుర్తు చేశారు. వీబీజీ-రామ్‌జీ పథకంలో భాగంగా 125 రోజుల ఉపాధికి అదనంగా మరో 50 రోజుల ఉపాధి కల్పించాలని కేంద్రాన్ని కోరాలని అధికారులకు సీఎం సూచించారు. దసరా తర్వాత గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు.

## రేడియల్ రోడ్డు-2 టెండర్లు రద్దు చేయండి:

ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

సెప్టెంబర్ 30న బిడ్ల దాఖలుకు గడువు ముగియగా, కేవలం ఐదు పని దినాల్లోనే అంటే అక్టోబర్ 8 నాటికి టెక్నికల్ ఎవాల్యుయేషన్, అర్హతల పరిశీలన, ఫైనాన్షియల్ బిడ్ల ప్రారంభం, పనుల కేటాయింపు పూర్తి చేయడంపై కేటీఆర్ సందేహాలు వ్యక్తం చేశారు. ఇంత భారీ ప్రాజెక్టుకు సంబంధించిన 13 బిడ్లను ఇంత తక్కువ సమయంలో ఎలా ప్రాసెస్ చేశారని ప్రశ్నించారు.

ప్యాకేజీ-× పనులను ఎన్‌సీసీ లిమిటెడ్‌కు అంచనా వ్యయం కంటే 3.95 శాతం అధికంగా రూ.1,286.03 కోట్లకు కేటాయించారని, ప్యాకేజీ-×× బీవీఎస్ఆర్‌కు, ప్యాకేజీ-××× జీకేసీకి అప్పగించారని తన లేఖలో పేర్కొన్నారు. అంచనా వ్యయాలు, కోట్ చేసిన ధరలు, బిడ్డర్ల అనర్హతకు గల నిర్దిష్ట కారణాలు, తుది కాంట్రాక్ట్ విలువలు, టెక్నికల్ ఎవాల్యుయేషన్ నివేదికలతో సహా అన్ని రికార్డులను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. గత మూడేళ్లలో హెచ్ఎండీఏ, హెచ్‌జీసీఎల్ కేటాయించిన రూ.100 కోట్లకు పైబడిన కాంట్రాక్టులపై కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్)తో ప్రత్యేక ఆడిట్ జరిపించాలని, టెండర్ల ప్రక్రియపై శ్వేతపత్రం విడుదల చేయాలని కూడా కేటీఆర్ కోరారు. కేటీఆర్ రాసిన ఈ లేఖతో రాష్ట్రంలో మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కాంట్రాక్టులలో పారదర్శకతపై రాజకీయ చర్చ మరింత తీవ్రమైంది.

## వైవాహిక వివాదాల్లో రాజీకి వీల్లేని కేసుల్నీ కొట్టేయవచ్చు

### శ్రీకాకుళం కోర్టులో ఉన్న కేసు కొట్టివేస్తూ హైకోర్టు తీర్పు

అమరావతి, అక్టోబరు 10 ఇరుపక్షాలు రాజీకి ముందుకు వస్తే వైవాహిక వివాదాలు, వరకట్న వేధింపులు వంటి రాజీకి వీల్లేని కేసులను సైతం బీఎన్ఎస్-ఎస్ సెక్షన్ 528 కింద తనకు ఉన్న ప్రత్యేక అధికారాలతో కొట్టివేయవచ్చని హైకోర్టు పేర్కొంది. క్రిమినల్ స్వభావం లేని వాటిల్లో ఇలా చేయవచ్చని తెలిపింది. శ్రీకాకుళం కోర్టులో ఉన్న ఓ కేసులో ఇటీవల తీర్పునిస్తూ హైకోర్టు పలు వ్యాఖ్యలు చేసింది. భార్యను భర్త, అతని తరఫు బంధువులు చిత్రహింసలకు గురిచేయకుండా అడ్డుకోవడమే ఐపీసీ సెక్షన్ 498ఏ ముఖ్య ఉద్దేశమని గుర్తు చేసింది. నిజమైన చిత్రహింస కేసులలో రాజీకి వీలులేకుండా చేసేందుకు ఈ సెక్షన్‌ను నాన్ కాంపౌండబుల్‌లో చేర్చారని పేర్కొంది. అయితే వివాదాన్ని సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునేందుకు ఇరుపక్షాలు ముందుకొచ్చినప్పుడు ఆ కేసును హైకోర్టు తనకి ఉన్న ప్రత్యేక అధికారాలతో రాజీ చేయవచ్చని స్పష్టం చేసింది. ప్రస్తుత కేసులో ఐపీసీ సెక్షన్ 498ఏ, వరకట్న నిషేధిత చట్టం సెక్షన్ 3, 4 రాజీకి వీల్లేనివి అయినప్పటికీ.. భార్య, భర్త, కుటుంబ సభ్యులు రాజీ చేసుకోవడానికి ముందుకొచ్చిన నేపథ్యంలో బీఎన్ఎ?సఎస్ సెక్షన్ 528 కింద దఖలు పడిన అధికారాన్ని ఉపయోగించి శ్రీకాకుళం కోర్టులో ఉన్న కేసును కొట్టివేస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు జస్టిస్ కుంచం మహేశ్వరరావు ఇటీవల తీర్పు ఇచ్చారు. భార్యను చిత్రహింసలకు గురిచేయడం(బీఎన్ఎస్ సెక్షన్ 85), వరకట్న నిషేధిత చట్టం సెక్షన్ 3, 4 కింద తమపై శ్రీకాకుళం జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులో ఉన్న కేసును కొట్టివేయాలంటూ ఓభర్త, అతని కుటుంబ సభ్యులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులోనే న్యాయమూర్తి తాజా వ్యాఖ్యలు చేశారు.

## 'పాలమూరు-రంగారెడ్డి'లో మరో ముందడుగు

### 12న పంపింగ్ ప్రారంభించనున్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్/మెండోరా, అక్టోబరు 10 రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో మరొక ముందడుగు పడనున్నది. ఈనెల 12వ తేదీన ఈ ఎత్తిపోతల ప్రాజెక్టులోని రెండు శక్తివంతమైన మోటార్ల ద్వారా నీటి పంపింగ్‌ను ప్రారంభించనున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరుకానున్నారు. మోటార్లను ఆన్ చేసి ఎత్తిపోతలను ప్రారంభించనున్నారు.

### ఎస్సారెస్పీ నుంచి కాకతీయ కాలువకు నీటి విడుదల

ఉత్తర తెలంగాణ జిల్లాల వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు నీటిని విడుదల చేసినట్లు ప్రాజెక్టు ఈఈ లాల్ సింగ్ తెలిపారు. కాకతీయ ఆయకట్టు ఎల్ఎండీ వరకు నీటిని విడుదల చేస్తున్నామని, ఎల్‌నినో ప్రభావంతో శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో తగినంత నీటినిల్వ లేదని, విడుదల చేసిన ప్రతీ నీటి చుక్కని రైతుల పొదుపుగా వాడుకోవాలని ఆయన కోరారు. ప్రాజెక్టు నుంచి కాకతీయ కాలువకు 4వేల క్యూసెక్కులు, మిషన్ భగీరథకు 231 క్యూసెక్కులు, అలీసాగర్‌కు 540 క్యూసెక్కులు, గుత్పకు 405 క్యూసెక్కులు, లక్ష్మీ కాలువకు 285 క్యూసెక్కులు విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

## వాళ్లను ఓడించి తీరుతాం

- మోదీ, షా, భాగవత్, జ్ఞానేశ్, దోవల్.. వీరందరి సహజ స్వభావం పిరికితనం
- మోదీ 50 వేల మంది పోలీసులను పిలిపించినా వెనక్కి తగ్గం: రాహుల్

న్యూఢిల్లీ, చెన్నై, బెంగళూరు అక్టోబరు 10రాహుల్ గాంధీ శనివారం తమిళనాడు సీఎం విజయ్‌తో చెన్నైలో భేటీ అయ్యారు. విజయ్ ఇంట్లోనే మధ్యాహ్నం భోజనం చేశారు. అనంతరం ఇద్దరి మధ్య అరగంటపాటు జాతీయ రాజకీయాలపై చర్చ జరిగినట్లు సమాచారం. తర్వాత విజయ్ కారులోనే రాహుల్ స్థానిక పాలవాక్కంలో ఉన్న 'బాస్క్ బై కాఫీ' కెఫేకు వెళ్లి కాఫీ తాగారు. ఆ కెఫే మాజీ క్రికెటర్ ఎంఎస్ ధోనీకి చెందినదని తెలిసింది. రాజ్యాంగం మీద దాడి చేస్తున్న వ్యక్తులు, రాజ్యం ఓడిపోకతప్పని పరిస్థితులను సృష్టిస్తాయని.. విద్యార్థులు, యువత ఉద్యమాన్ని కొనసాగించాలని ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ తో, మోదీతో గత పదేళ్లుగా పోరాడుతున్న తనకు వారి గురించి పూర్తి అవగాహన ఉందని పేర్కొంటూ.. మోదీ, అమిత్‌షా, మోహన్ భాగవత్, జ్ఞానేశ్‌కుమార్, అజిత్ దోవల్.. వీరందరి సహజ స్వభావం పిరికితనమని చెప్పారు. విలన్లుగా మారిన వీరందరూ తమ చుట్టూ ఉన్న ప్రదేశం రోజురోజుకీ కుంచించుకుపోతున్న విషయాన్ని గుర్తిస్తున్నారని, ఆ పని తామే(ప్రతిపక్షాలు) చేస్తున్నామని తెలిపారు. 'మోదీ! మీకు నచ్చినట్లు చేసుకోండి. 10వేలు, 20వేలు, 50వేల మంది పోలీసులను పిలిపించండి.

## ఆ రైళ్లలో సామాన్యులకి నిత్య నరకం

వస్తాయో తెలుసుకోవాల్సి వచ్చింది.

### మధ్యలో నీటిని నింపే అవకాశం లేదు

విశాఖ నుంచి బయలుదేరే రైళ్లలో బోగీలకు ఇక్కడే నీటిని నింపుతారు. సాధారణంగా 300 కిలోమీటర్ల వరకు నీటి కొరత ఉండకూడదు. గతంలో ఈ రైలుకు విజయవాడలో మళ్లీ నింపేవారు. ఇప్పుడు ఆ పరిస్థితి లేకపోవడంతో చిక్కులు వస్తున్నాయి. ఈ రైలు విజయవాడకు కాకుండా రాయనపాడు (బైపాస్) మీదుగా కాజీపేట వైపు వెళ్లడంతో మధ్యలో నీటిని నింపే అవకాశం లేదని సమాచారం. ఈ సమస్యకు రైల్వే అధికారులు ప్రత్యామ్నాయం ఆలోచించడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ముఖ్యంగా రాజమహేంద్రవరం వంటి ప్రధాన స్టేషన్లలో నింపే అవకాశం కల్పిస్తే సమస్యకు కొంత పరిష్కారం లభిస్తుందని ప్రయాణికులు సూచిస్తున్నారు.

## వడ్ల కొనుగోలు కేంద్రం ను ప్రారంభించిన సర్పంచ్ పులి సమ్మయ్య



**జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 10,(తరంగాలు):** శనివారం రోజున మండలం లోని తిమ్మాపూర్ గ్రామం లోని ఎస్సీ కాలనీలో ఐకేపి వడ్ల సెంటర్ సర్పంచ్ పులి సమ్మయ్య అధ్వర్యంలో ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్,సిసి ఉమ దేవి ,వార్డు సభ్యులు,గ్రామపెద్దలు,మహిళ సంఘం సభ్యురాళ్ళు ,మహిళ సంఘం వి ఓ ఎ పేంతల నాగరాణి, మహిళ సంఘం అధ్యక్షురాలు గొట్కుల సుధ, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత నేత్ర పరీక్ష ఆపరేషన్ కళ్ళ అద్దాల పంపిణీ శిబిరం







**జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 10,(తరంగాలు):** లయన్స్ క్లబ్ వర్ధన్నపేట, లైన్స్ క్లబ్ ఆఫ్ గోపాల్పూర్ సంయుక్తంగా జఫర్గడ్ మండలం లోని షాపల్లి గ్రామంలో కంటి పరీక్ష, కంటి అద్దాల వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది.లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వరంగల్ 320యఫ్ జిల్లా మాజీ గవర్నర్ లయన్ డాక్టర్ ముచ్చ రాజిరెడ్డి జన్మదిన సందర్భంగా వారి ఆధ్వర్యం లో తన స్వగ్రామంలోని షాపెల్లి గ్రామంలో నేత్ర పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి నేత్ర చికిత్స చేయించి కంటి అద్దాలను ఉచితంగా వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ గవర్నర్ డాక్టర్ రాజిరెడ్డి మాట్లాడుతూ నా యొక్క జన్మదినం సందర్భంగా నా యొక్క స్వగ్రామంలో రెండుక్లబ్ ల నిర్వహణతో ఉచిత నేత్ర చికిత్స కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. తన స్వగ్రామంలో ఈ కార్యక్రమం నిర్వహించడానికి మాకు ఎంతో ఆనందం కలిగిందని అన్నారు. ఈ గ్రామంలో హనుమాన్ ఆలయం పునర్ నిర్మించి కమిటీ కి అందించడంజరిగింది అని తెలియజేశారు. ఈ గ్రామమే కాకుండా గోపాలపురం గ్రామాలనుండి మొత్తం 110 మంది అవసరార్థులకు నేత్ర పరీక్షలు చేసి ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ చేయించి ఉచితంగా కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.నా స్వగ్రామానికి ఈ విధంగా సేవ చేయడం నాకు ఎంతో సంతోషాన్ని ఇస్తుందని, ఈ విధంగానే తద్వారా కూడా గ్రామానికి సేవా కార్యక్రమాలు అవసరమైనవి నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ ల అధ్యక్షులు సభ్యులు,గ్రామ సర్పంచ్ తాళ్ళపెల్లి సుభాష్ చంద్రబోస్,ఉప సర్పంచ్ మమతా రాజు,వార్డు సభ్యులు ముస్తఫా,లలిత ప్రభాకర్,శివ,వెంకటేశ్వర్లు, ఊకంటి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## బేతోలు గ్రామంలో ఘనంగా హజ్రత్ మహబూబ్ సుభాని 13వ ఉర్సు ఉత్సవాలు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10(తరంగాలు ):**
మహబూబాబాద్ మున్సిపాలిటీ అర్బన్ 6వ వార్డు పరిధిలోని బేతోలు గ్రామంలో హజ్రత్ మహబూబ్ సుభాని దర్గా 13వ ఉర్సు ఉత్సవాలను శనివారం గ్రామ ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఏటా ఆనవాయితీగా కొనసాగుతున్న ఈ ఉత్సవాల్లో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ పాఠశాల ప్రాంగణం నుండి 13వ చాదర్, సందల్, ఖందిల్ మరియు జెండాలను డీజే శబ్దాలు, డప్పు వాయిద్యాల నడుమ గ్రామ పురవీధుల్లో ఘనంగా ఊరేగించి దర్గా వద్ద ప్రతిష్ఠించారు. ప్రత్యేక ప్రార్థనలు: మహబూబ్ సుభాని దర్గా వద్ద భక్తులు ప్రత్యేక ఫాతిహా ప్రార్థనలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే గౌసియాపాక్ దర్గా జెండా గద్దె వద్ద కూడా భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. అన్నదాన కార్యక్రమం: వేడుకల అనంతరం గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో భక్తులకు, గ్రామస్తులకు భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు షేక్ యూసుఫ్, షేక్ మస్తాన్, షేక్ మదర్, షేక్ ఖాదర్ బాబా, షేక్ జావిద్ (సదర్ సాబ్), షేక్ రహీం, షేక్ షరీఫ్, షేక్ ఇమామ్, షేక్ ఖాజా, షేక్ పాషా, షేక్ రఫీ, షేక్ ఇమ్రాన్‌లతో పాటు గ్రామ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తుల రాకతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# రాబోయే రోజుల్లో అన్ని రంగాలపై ఎల్ నినో ప్రభావం





- **జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**

నల్గొండ --అక్టోబర్ 10, (తరంగాలు): సీజనల్ కండిషన్స్ పై శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం, అలాగే సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఇదే అంశంపై రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో చర్చించనున్న దృష్ట్యా శనివారం జిల్లా కలెక్టర్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలోజిల్లా అధికారులతో సమావేశమయ్యారు.ఎల్ నినో దృష్ట్యా రానున్న 270 రోజులు అధికారులందరూ పూర్తి అప్రమత్తంగా, చురుకుగా ఉండాలని, రైతులు ,ప్రజలు ప్రజాప్రతినిధుల సమన్వయం తో ఎల్ నినో పరిస్థితులు అధిగమించేలా ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందులో భాగంగా వివిధ రంగాలలో ప్రజలు, రైతులు, తదితరులు ఇబ్బందులు పడకుండా ముందస్తు ప్రణాళికలు తయారు చేయాలని ఆదేశించారు. రామన్న కాలంలో తాగునీటికీ ఎక్కువ ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉన్నందున అందుబాటులో ఉన్న తాగునీటి వనరులను సద్వినియోగం చేసుకోవాలని, బోర్ల రీఛార్జి ,పైప్లైన్ మరమ్మతు, తదితరవాటికి అంచనాలు రూపొందించాలని,మున్సిపాలిటీలలో సైతం తాగునీటికి ఇబ్బందులు ఏర్పడే ప్రమాదం ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని గ్రామీణ ప్రాంతాలు, మున్సిపల్ వారిగా రానున్న 3 నెలలకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాలిటీలలో అమృత్ పనులను పూర్తిచేయాలని ,అలాగే స్థానిక నీటి వనరుల పనులు పూర్తి చేయాలని, చిన్న చిన్న మరమ్మతులు చేపట్టాలని చెప్పారు. ఎల్ నినో వల్ల వర్షాలు లేనందున పంటలు పండే అవకాశం లేదని , రైతులు ,రైతు కూలీలకు ఇబ్బంది కలగకుండా విబిజిరామ్ జి కింద పెద్ద ఎత్తున పనులను గుర్తించి చేపట్టాలని,

కూలీలకు పని కల్పించే పనులను చేపట్టాలని, ఇందుకు ఎలాంటి పరిమితి లేదని, జిల్లాలో పెద్ద ఎత్తున పనులు చేపట్టేందుకు అవకాశం ఉందని, ప్రతి గ్రామంలో పనులు గుర్తించి వెంటనే పనులు చేపట్టాలని, దీని ద్వారా ఆస్తుల సృష్టికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా వాన నీటి సంరక్షణ పనులు చేపట్టాలని, వెంటనే ప్రతి గ్రామంలో పనులు ప్రారంభం కావాలని, ప్రతి 40 మంది కూలీలకు ఒక మేట్ ఉండేలా చూడాలని, చేపట్టే పనుల గురించి సర్పంచులు, వార్డు మెంబర్లకు ముందే తెలియజేయాలని, పనుల విషయంలో నీటిపారుదల శాఖతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు.అలాగే ఎండిపోయిన బావులు, బోర్ల వద్ద రీఛార్జ్ నిర్మాణాలు చేపట్టాలన్నారు. మ్యాజిక్ షోక్ పిట్లు, ఫామ్ పౌండ్లు, పర్కులేషన్ ట్యాంకులు చేపట్టాలని సూచించారు. వేసిన పంటలు, ఎండిపోయిన పంటలు, ఇతర వివరాల పై నివేదిక తయారు చేయాలని, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు .భూగర్భ జలవనరుల శాఖ ద్వారా వర్షపాతం భూగర్భ జలాల అందుబాటు, తదితర వివరాలను దృష్టిలో ఉంచుకొని నివేదిక రూపొందించాలని, గత సంవత్సరానికి ఈ సంవత్సరానికి భూగర్భ జలాల పరిస్థితి, రానున్న రోజుల్లో ఏ మండలాలలో తాగునీటికీ సమస్యలు వచ్చే అవకాశం ఉందో విశ్లేషించి వివరాలు ఇవ్వాలని తెలిపారు. కాగా జిల్లాలో 16 మండలాలలో సరాసరి కన్నా తక్కువ భూగర్భ జలాలు ఉన్నాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం జిల్లాలో భూగర్భ జలాల మట్టం 2 మీటర్లు తగ్గినట్లు తెలిపారు. ఉన్న భూగర్భ జలాలు తగ్గిపోవడానికి గల కారణాలను కూడా విశ్లేషించాలని కలెక్టర్ ఆదేశించారు. రిజర్వాయర్లు,చెరువులలో ఉన్న నీరు, భవిష్యత్తులో వినియోగించే నీరు తదితర వివరాలపై కూడా నివేదిక సమర్పించాలని, ప్రతి రిజర్వాయర్ , చెరువు వారిగా విశ్లేషించి నివేదిక ఇవ్వాలన్నారు.రానున్న రోజుల్లో పశువులు తాగు నీటికి, పశుగ్రాసానికి ఇబ్బందులు పడకుండా పశుసంవర్ధక శాఖ ద్వారా పశు గ్రాసం పై అదే విధంగా పశువుల తాగునీటిపై నివేదికతో పాటు, అంచనాలను సమర్పించాలని ఆదేశించారు. జిల్లా అధికారులందరూ సమిష్టిగా కార్యచరణ ప్రణాళిక తయారుచేయాల్సిన అవసరం ఉందని , ఎల్ నినో పరిస్థితులలో ప్రజలకు అండగా నిలబడాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి డి ఆర్ ఓ దశరథ, జిల్లా అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

జారీ చేసిన వారు సహాయ సంచాలకులు, సమాచార శాఖ నల్గొండ.

## ఎక్సైజ్ శాఖ కొరడా ఏడుచోట్ల దాడులు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అంగోత్ లక్ష్మణ్ అక్టోబర్ 10(తరంగాలు ):**
మహబూబాబాద్ జిల్లా వరంగల్ డివిజన్ డిప్యూటీ కమీషనర్ దత్తురాజ్ గౌడ్, అసిస్టెంట్ కమీషనర్ నవీన్ చంద్ర ఆదేశాల మేరకు, మహబూబాబాద్ జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి కరంచంద్ పర్యవేక్షణలో ఎక్సైజ్ శాఖ స్పెషల్ డ్రైవ్ నిర్వహించింది. మహబూబాబాద్ స్టేషన్, వరంగల్ ఎన్ఫోర్స్మెంట్ టీమ్, డీటీఎఫ్ మహబూబాబాద్ టీమ్, గూడూరు స్టేషన్ టీమ్ సంయుక్తంగా డోర్నకల్ మండలంలోని తెల్లబండ తండా, రామకుంట తండా, టేకుల తండా, మహబూబాబాద్ మండలంలోని బోడగుట్ట తండాలలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఐదుగురు వ్యక్తులు నాటుసారాతో పట్టుబడ్డారు.వారి వద్ద నుండి 16 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశారు. అలాగే 450 లీటర్ల బెల్లం ఊటను గుర్తించి ధ్వంసం చేశారు. మొత్తం 7 కేసులు నమోదు చేసినట్లు మహబూబాబాద్ ఎక్సైజ్ సీఐ రాంప్రసాద్ తెలిపారు. నాటుసారా తయారు చేసినా, అమ్మినా, రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ఈ దాడుల్లో ఎస్ఐలు శ్రీనివాస్, రాజేందర్, వెంకటేష్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## లండన్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ పండుగ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10 (తరంగాలు ):**







మహబూబాబాద్ పట్టణంలోని లండన్ కిడ్స్ ప్రీ ఌ హై స్కూల్ లో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణాన్ని రంగురంగుల బతుకమ్మలతో, మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని బతుకమ్మ చుట్టూ ఆటపాటలతో సందడి చేశారు. విద్యార్థులు రాముడు, సీత దేవతల వేషధారణతో అలరించారు. చిన్నారుల వేషధారణ అందరినీ ఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ బూర పూర్ణ చందర్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులు తెలుసుకోవాలని సూచించారు చిన్నారులు బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటలాడుతూ అందరినీ ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు బతుకమ్మ పండుగ చరిత్ర, విశిష్టతను విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ బూర పూర్ణ చందర్ బూర శరణ్య, ఏఓ గాడిపెల్లి సుమన్, ప్రిన్సిపల్స్ భూక్యా హిమబిందు, గాడిపెల్లి మీనాక్షి, ఇంచార్జ్ ప్రిన్సిపల్ మహేశ్వరి మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఖమ్మం కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు ప్రారంభం



• తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక

**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే రాష్ట్ర పండుగ బతుకమ్మ సంబరాలు ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి.తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకల్లో భాగంగా మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మ సంబరాలను వ్యవసాయ, మార్కెటింగ్,ఇతర సంబంధిత శాఖల ఆధ్వర్యంలో నిర్వహించారు.
అధికారులు, మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలతో వేడుకలను నిర్వహించారు.బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతిక వైభవానికి,మహిళల ఐక్యతకు, ప్రకృతిపై మనకున్న ఆరాధనకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు. వివిధ రకాల సహజసిద్ధమైన పూలతో బతుకమ్మ లలను పేర్చి,వాటిని పూజిస్తూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే ఈ పండుగ తెలంగాణ ప్రత్యేకతను చాటిచెబుతుందని ఉద్యోగులు పేర్కొన్నారు.
తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన బతుకమ్మనుప్రజలందరూ సంప్రదాయబద్ధంగా, పర్యావరణహితంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పూల పండుగగా పేరుగాంచిన బతుకమ్మ ప్రకృతితో మనిషికి ఉన్న అనుబంధాన్ని తెలియజేస్తుందని,తెలంగాణ సంస్కృతి, వారసత్వాన్ని భావితరాలకు అందించే గొప్ప వేడుక అని తెలిపారు.తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకల నిర్వహణ: ఈ నెల 10వ తేదీ నుంచి 18వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలను నిర్వహించ నున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు నిర్దేశించిన శాఖల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించి, ప్రభుత్వ కార్యాలయాల్లో మహిళా ఉద్యోగులు, అధికారులు ఉత్సాహంగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రోజుల వారీగా బతుకమ్మ వేడుకల నిర్వహణ బాధ్యతలను వివిధ శాఖలకు కేటాయించినట్లు తెలిపారు. మొదటి రోజు ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమైన సంబరాలు రెండో రోజు అటుకుల బతుకమ్మ, మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగో రోజు నానబియ్యం బతుకమ్మ, ఐదో రోజు అట్ల బతుకమ్మ, ఆరో రోజు అలిగిన బతుకమ్మ, ఏడో రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మతోముగుస్తాయని వివరించారు.
పర్యావరణహితంగా వేడుకలు నిర్వహించాలి :బతుకమ్మ వేడుకల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించి, సహజసిద్ధమైన పూలు, పర్యావరణహిత వస్తువులను మాత్రమే వినియోగించాలని కలెక్టర్ సూచించారు. చెరువులు, నిమజ్జన ఘాట్ల వద్ద పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, బతుకమ్మ పండుగను సంప్రదాయ వైభవంతో, ప్రజల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. శనివారం చేపట్టిన బతుకమ్మ వేడుకల్లో జిల్లా వ్యవసాయ అధికారి ధనసరి పుల్లయ్య, కలెక్టరేట్ కేర్ టేకర్ వెంకన్న,అధికారులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాలు పక్కన పెట్టి సేవా బాట పట్టిన బాలికలు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 10(తరంగాలు ):**
మహబూబాబాద్ జిల్లా సమాజాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ పై ఉందని లైబ్రరీ అసోసియేషన్ స్టేట్ మెంబర్ పెండ్లి అశోక్ అన్నారు. మహబూబా బాద్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ పొక్కుల సదానందం అధ్యక్షతన ఏడు రోజుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం శుక్రవారం ప్రారంభమైంది. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లా డుతూ, పేద, బలహీన వర్గాల్లో మూఢనమ్మకాలను తొలగించి సామాజిక చైతన్యం తీసుకురావా లని సూచించారు. ప్రిన్సిపల్ సదానందం మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ అనుభవం విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడు తుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి మర్సకట్ల అనిల్ కుమార్, ప్రోగ్రాం అధికారి చొప్పరి శ్రీనివాస్, కౌన్సిలర్ ధూపట్టి స్పందన వినయ్, ప్రధానోపాధ్యా యులు అంకటి వెంకటేశ్వర్లు, గట్ల శ్రీపాల్ రెడ్డి, బుర్ర గోవర్ధన్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆత్మగౌరవ పండుగ బతుకమ్మ:

•కేసీఆర్ హయాంలోనే అధికారిక పండుగగా గుర్తింపు



**నర్సంపేట:10(తరంగాలు ప్రతినిధి)**
తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు దూరదృష్టితో బతుకమ్మ పండుగకు రాష్ట్ర పండుగగా అధికారిక గుర్తింపు లభించిందని, తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన పండుగ బతుకమ్మ అని నర్సంపేట నియోజకవర్గ ఉద్యమ నేత మాజీ ఏఎంసీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమయ్యే తొమ్మిది రోజుల బతుకమ్మ వేడుకల సందర్భంగా ఆయన నర్సంపేట నియోజకవర్గ ప్రజలకు, ముఖ్యంగా ఆడబిడ్డలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు గడప దాటని బతుకమ్మను, కేసీఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా, ప్రతి గడపలో ఆనందం నింపే పండుగగా మార్చారన్నారు.పూలను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే ఈ పండుగ మన తెలంగాణ ఆత్మగౌరవానికి నిదర్శనమని ఈ బతుకమ్మ పండుగ ప్రతి ఆడబిడ్డ జీవితంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు తీసుకురావాలని కోరుకుంటున్నానని అని తెలిపారు.తెలంగాణ సంస్కృతి వైభవం తరతరాలకు కొనసాగాలని, నర్సంపేట నియోజకవర్గం ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.అందరికీ ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేసారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 10,(తరంగాలు):** మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు ఆధ్వర్యంలో, వానాకాలం వరి ధాన్యం కొనుగోళ్ల నిమిత్తం మూడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా కింది గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కూనూరు,తిడుగు,ఓబులాపురం,ఈ కార్యక్రమంలో కూనూరు గ్రామ సర్పంచ్ శ్రీ కాటం దేవేంద్ర మల్లారెడ్డి , తిడుగు గ్రామ సర్పంచ్ శ్రీ గోపు సోమయ్య , ఓబులాపురం గ్రామ సర్పంచ్ దొంతమల్ల సంతోష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ కఠిన నిర్ణయం సరికాదు - బిఆర్ఎస్ నాయకుడు తక్కల్లపల్లి రవీందర్ రావు




**నర్సంపేట:10(తరంగాలు ప్రతినిధి)**
నర్సంపేట లోని ప్రైవేట్ ఆసుపత్రులకు అనుమతులు మంజూరు చేయడంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటున్న కలెక్టర్ వ్యవహారం సరైనది కాదని తద్వారా సాధారణ మధ్యతరగతి ప్రజలు ముఖ్యమంత్రి సహాయనిధి అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీ తక్కల్లపల్లి రవీందర్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడాలేని నిబంధనలను నర్సంపేటకు అమలు చేస్తూ ప్రైవేటు ఆసుపత్రులకు అనుమతులు ఇవ్వకుండా సుమారు రెండు సంవత్సరాల నుండి కలెక్టర్ తాత్సరం చేయడం సరికాదన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ ఆక్ట్ ప్రకారం అనుమతులు ఇవ్వడం మంచిదే కానీ కఠిన నిర్ణయాలను అమలు చేయడం మూలంగా సాధారణ మధ్యతరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గమనించాలని కోరారు. రాష్ట్రంలో ఎక్కడా ఆసుపత్రులు లేనట్లు డిజాస్టర్ మేనేజ్మెంట్ యాక్ట్ వాటికి వర్తించినట్లు నర్సంపేటకు మాత్రమే వర్తిస్తున్నట్లు కలెక్టర్ ప్రవర్తించడం సమంజసం కాదని ఫైర్ ఎన్ఓసి ఫైర్ ఆడిట్ సర్టిఫికెట్లు భవన నిర్మాణాలను పైన ఆధారపడి ఉంటాయని సదరు భవన నిర్మాణాలు గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ అనుమతులతో నిర్ణయిస్తారని గమనించాలని కోరారు. నిబంధనలను అమలు చేయాలంటే అది ప్రజలకు ఇబ్బంది కాకుండా ఉండాలని ప్రజలు ఇబ్బంది పడితే ప్రజాపాలన ఎలా అవుతుందని కలెక్టర్ ను ప్రశ్నించారు. ఆసుపత్రుల అనుమతుల విషయంలో నర్సంపేట డాక్టర్లు ఒక నిర్ణయం ప్రకటించాలని వారు తీసుకునే నిర్ణయాలకు బిఆర్ఎస్ పార్టీ సహకారం అందిస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్న ఆసుపత్రులన్ని కూడా నర్సంపేట గ్రామపంచాయతీ గా ఉన్న సమయంలో నిర్మించారని, అప్పటి నిబంధనల మేరకే భవనాలు నిర్మితమయ్యాయని గమనించాలని కోరారు.ఆసుపత్రుల పై పోలీస్ విచారణ జరపడం దారుణమని అన్నారు.ఏది ఏమైనప్పటికి ఆస్పత్రుల అనుమతులు మంజూరు చేయడంలో కలెక్టర్ అవలంబిస్తున్న కఠిన ధోరణి మూలంగా సాధారణ మధ్యతరగతి ప్రజలు ముఖ్యమంత్రి సహాయనిధి అందకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అంతేకాకుండా ఆస్పత్రులపైకి కోపంతో దాడులకు సైతం దిగుతున్నారని అన్నారు. కలెక్టర్ ఈ విషయం పట్ల సానుకూలంగా స్పందించి ప్రైవేట్ ఆస్పత్రులకు అనుమతులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. నర్సంపేట పరిసర ప్రాంతాలంతా పేద మధ్యతరగతి కుటుంబాలు జీవనం సాగిస్తూ ఉంటాయని, వారికి ఏ రకమైన ఆరోగ్య సమస్యలు వచ్చినా నర్సంపేట పట్టణంలో ఉన్న ఆస్పత్రులను ఆశ్రయిస్తారని, వారికి అయిన కనీస ఆసుపత్రి ఖర్చులను ప్రభుత్వం నుండి పొందే అవకాశం లేకుండా కలెక్టర్ చేయడం ఒకింత బాధాకరమైనప్పటికీ ఈ వ్యవహారంలో డాక్టర్లను దోషులుగా చిత్రికరించడం తో పాటు ప్రజలను ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు వారు ఆరోపించారు. ఆస్పత్రిలో చికిత్స పొందిన తర్వాత ముఖ్యమంత్రి సహాయనిధి అందడం లేదని ప్రజలు వాపోతున్న తీరు బాధాకరమని వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులు స్పందించి ఈ అంశాన్ని పరిష్కరించాలని తక్కెళ్ళపల్లి రవీందర్ రావు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.కలెక్టర్ ఈ విషయం పట్ల స్పందించకపోతే రాష్ట్ర అధినాయకత్వానికి ఈ సమస్యను వివరించి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యాచరణను సిద్ధం చేసి, ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అందేలా చూస్తామని ఈ సందర్భంగా అన్నారు.

## బరువు తగ్గాలంటే ప్రొటీనా? ఫైబరా? అసలు నిజం ఇదే!

బరువు నియంత్రణకు ఉపయోగపడే చిట్కాలు ఇంటర్నెట్‌లో ఎన్నో కనిపిస్తుంటాయి. కొందరు ఆహారంలో ఫైబర్‌ను పెంచాలని సూచిస్తే, మరికొందరు రోజువారీ ప్రొటీన్ అవసరాలను పూర్తి చేయడం తప్పనిసరి అని చెబుతుంటారు. అయితే నిజానికి ప్రొటీన్, ఫైబర్ రెండూ కడుపు నిండిన అనుభూతిని కలిగించడంలో, కొవ్వు తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. సంతృప్తి అనేది శరీరంలో జరిగే సంక్లిష్టమైన శారీరక ప్రతిస్పందన. మనం తీసుకునే మాక్రోన్యూట్రియెంట్లు సహా అనేక అంశాలు దీనిని ప్రభావితం చేస్తాయి. కడుపు నిండిన అనుభూతి కలిగినప్పుడు అవసరానికి మించి తినే అవకాశం తగ్గుతుంది. ఎక్కువసేపు సంతృప్తిగా ఉంచే ఆహారాలు ఆకలిని నియంత్రించడంతోపాటు అవసరం లేని కేలరీల తీసుకోవడం తగ్గించి బరువు నియంత్రణ, కొవ్వు తగ్గింపులో సహాయపడతాయి.

### ప్రొటీన్ పాత్ర ఏమిటి?

బరువు తగ్గడంలో ప్రొటీన్‌కు ఉన్న ప్రాధాన్యత అందరికీ తెలిసిందే. ఇది కండరాల మరమ్మత్తు, పెరుగుదలకు అవసరమైన పోషక పదార్థం మాత్రమే కాదు, అధిక థర్మిక్ ఎఫెక్ట్ కూడా కలిగి ఉంటుంది. అంటే కొవ్వులు లేదా కార్బోహైడ్రేట్లతో పోలిస్తే ప్రొటీన్‌ను జీర్ణం చేయడానికి శరీరం ఎక్కువ కేలరీలను ఖర్చు చేస్తుంది.

# ఖమ్మంలో దారుణం.. ఫైనాన్స్ ఒత్తిళ్లతో లారీ ఓనర్ మృతి

మూడు కిస్తీలు చెల్లించలేదని ఒత్తిడి? లారీ స్వాధీనం చేసుకుంటామంటూ బెదిరింపుల ఆరోపణలు..

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు కృష్ణకుమారి డిమాండ్!

**ఖమ్మం రూరల్ తరంగాలు న్యూస్ అక్టోబర్ 10**
ఫైనాన్స్ సంస్థ ఒత్తిళ్లకు సంబంధించిన ఆరోపణలు ఖమ్మంలో కలకలం రేపుతున్నాయి. దానవాయిగూడెంకు చెందిన లారీ యజమాని అర్వపల్లి వెంకన్న (57) లారీ క్యాబిన్‌లో ఉరివేసుకుని మృతి చెందారు. అందిన సమాచారం ప్రకారం.. శ్రీరామ్ ఫైనాన్స్‌కు మూడు కిస్తీలు చెల్లించలేదనే కారణంతో వెంకన్నపై ఒత్తిడి వచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. కిస్తీలు చెల్లించేందుకు గడువు కోరినా అనుమతించకుండా, లారీని స్వాధీనం చేసుకుంటామని ఫైనాన్స్ సంస్థ ప్రతినిధులు బెదిరించినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలోనే వెంకన్న ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. స్థానికుల సమాచారంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది. వెంకన్న మృతికి గల అసలు కారణాలు, ఫైనాన్స్ సంస్థపై వచ్చిన ఆరోపణల్లో వాస్తవాలను పోలీసులు విచారణలో తేల్చాల్సి ఉంది. మరోవైపు, వెంకన్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని టౌన్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు బోయపాటి కృష్ణకుమారి, దగ్గ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఫైనాన్స్ సంస్థల వసూళ్ల ఒత్తిళ్లపై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కిస్తీల బకాయిల వసూళ్ల పేరుతో రుణగ్రహీతలపై ఒత్తిళ్లు పెడుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

# ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం






- మానసిక ఆరోగ్యంపై అవగాహనతోనే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం
- మెంటల్ హెల్త్ కౌన్సిలింగ్ తాళ్లూరి లక్ష్మి

తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో : మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా మాత్రమే ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఖమ్మం పట్టణంలోని డీపీఆర్‌సీ భవనంలో తాళ్లూరి లక్ష్మి అధ్యక్షతన ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్పీ రీజినల్ ఇంటెలిజెన్స్ అధికారి రామోజు రమేష్, ఖమ్మం జైలు సూపరింటెండెంట్ సక్రు నాయక్, డాక్టర్ సతీష్ బాబు, క్లినికల్ సైకాలజిస్ట్ డాక్టర్ మంజుల,యూనివర్సిటీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గోపి, సైకాలజిస్ట్ ఏ.నాగరాజు, డాక్టర్ టి. సృజన్ కుమార్, డీసీపీఓ విష్ణు వందన, ఏపీఏఐ అధ్యక్షుడు ఈ.వెంకటేశ్వర్లు, బి స్వాతి ఇన్ఫినిటీ సీడీసీ,బి. పవన్ కళ్యాణ్ ఫిజియోతెరపిస్ట్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ సమన్వయకర్తగా దాసరోజు శ్రీనివాస్ వ్యవహరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యానికి కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. పని ఒత్తిడి, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, ఒంటరితనం వంటి అంశాలు వ్యక్తుల మానసిక స్థితిపై ప్రభావం చూపుతాయని తెలిపారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవడంతోపాటు ఒత్తిడిని అధిగమించేందుకు సరైన అవగాహన, ఆత్మవిశ్వాసం, కుటుంబ సభ్యుల సహకారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. మానసిక సమస్యలను బలహీనతగా భావించకుండా.. బాధితుల మనసును అర్థం చేసుకోవాలి. మానసిక ఇబ్బందులతో బాధపడుతున్నవారిని విమర్శించడం, కించపరచడం కాకుండా వారికి భరోసా కల్పించాలని వక్తలు సూచించారు. కొన్నిసార్లు సానుభూతితో వినే ఒక మనసు, ఆప్యాయంగా పలకరించే ఒక మాట, అండగా నిలిచే ఒక చేయి ఒక వ్యక్తి జీవితంలో ఎంతో మార్పును తీసుకురాగలవని వివరించారు. మానసిక ఆరోగ్యంపై సమాజంలో ఉన్న అపోహలను తొలగించి, బాధితుల పట్ల గౌరవం, సానుభూతి, సహకారం చూపడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మానసిక సమస్యలు ఎదురైనప్పుడు వాటిని దాచిపెట్టకుండా, అవసరమైన సమయంలో మానసిక ఆరోగ్య నిపుణుల సలహాలు, వైద్య సహాయం తీసుకోవాలని సూచించారు. మానసికంగా ఆరోగ్యంగా ఉన్న వ్యక్తులే కుటుంబానికి, సమాజానికి మరింత సమర్థవంతంగా సేవలందించగలరని తెలిపారు. మానసిక ఆరోగ్యం అనేది వ్యక్తిగత అంశం మాత్రమే కాదని, అది కుటుంబాల శ్రేయస్సుకు, సమాజ అభివృద్ధికి కూడా కీలకమని అభిప్రాయపడ్డారు. "మానసిక ఆరోగ్యమే సంపూర్ణ ఆరోగ్యానికి పునాది.. వినడం మన బాధ్యత, అర్థం చేసుకోవడం మన మానవత్వం, అండగా నిలవడం మన సామాజిక బాధ్యత" అనే సందేశంతో ఈ కార్యక్రమం మానసిక ఆరోగ్య ప్రాధాన్యతను చాటిచెప్పింది. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన మానవతావాదులు, మానసిక ఆరోగ్య నిపుణులు, సామాజిక కార్యకర్తలు, స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.

## రెన్‌షా 190.. ఆసీస్ 390



దర్బన్: మాట్ రెన్‌షా (190) భారీ శతకంతో చెలరేగడంతో దక్షిణాఫ్రికాతో మొదటి టెస్టులో ఆస్ట్రేలియా భారీ స్కోరు చేసింది. ఓవర్‌నైట్ స్కోరు 187/6తో శనివారం ఆట కొనసాగించిన ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో 390 పరుగుల వద్ద ఆలౌటైంది. మరో ఓవర్‌నైట్ బ్యాటర్, కెప్టెన్ కమిన్స్ (43)తో పాటు స్టార్క్ (6) త్వరగానే ఔటవడంతో ఓ దశలో 230/8తో తక్కువ స్కోరుకే పరిమితం అయ్యేలా కనిపించిన ఆసీస్‌ను రెన్‌షా అద్భుత ఆటతో ఆదుకున్నాడు. నేథన్ లైయన్ (27)తో తొమ్మిదో వికెట్‌కు ఏకంగా 134 పరుగులు జోడించి జట్టుకు మంచి స్కోరు అందించాడు. డబుల్ సెంచరీ ముంగిట సైమన్ హార్మర్ బౌలింగ్‌లో ఆఖరి వికెట్‌గా ఔటయ్యాడు. సఫారీ బౌలర్లలో ముల్డర్ నాలుగు, యాన్సెన్ మూడు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఆతిథ్య జట్టు రెండో రోజు చివరకు 27/1 స్కోరుతో నిలిచింది.

## మరాఠాస్, కాకతీయ ఘన విజయం



హైదరాబాద్, ఆర్చరీ ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) రెండో సీజన్ లో మైటీ మరాఠాస్ గెలుపు బాట పట్టగా.. కాకతీయ నైట్స్ రెండో విజయం సొంతం చేసుకుంది. నెక్లెస్ రోడ్‌లోని పీపుల్స్ ప్లాజా వేదికగా శనివారం రాత్రి జరిగిన మ్యాచ్‌లో మారాఠాస్ జట్టు 6-0తో చోళ చీఫ్స్ టీమ్‌ను చిత్తుగా ఓడించి లీగ్‌లో బోణీ కొట్టింది. మరాఠాస్ కెప్టెన్, మిస్టర్ పర్ఫెక్ట్‌గా పేరొందిన మైక్ ష్లాజర్ తన 6 బాణాలను పర్ఫెక్ట్ 10 పాయింట్ల టార్గెట్‌పైకే పంపి జట్టును గెలిపించాడు. భారత స్టార్ ఆర్చర్ బొమ్మదేవర ధీరజ్ కూడా సత్తా చాటాడు. మరో మ్యాచ్‌లో కాకతీయ నైట్స్ 6-2తో డిఫెండింగ్ చాంపియన్ రాజ్‌పుతానా రాయల్స్‌ను చిత్తు చేసింది. ఉత్కంఠగా సాగిన ఇంకో పోరులో యోధాస్ 4-4 (1-0)తో సడెన్ డెత్‌లో చీరో ఆర్చర్స్‌పై విజయం సాధించింది.

## అమ్మ నగలమ్మి..

కొడుకు గెలుస్తాడనే ఆశతో వాళ్లమ్మ బంగారు నగలు అమ్మి క్రీడాకారులు ఉపయోగించే ప్రొఫెషనల్ బౌ (విల్లు)ని కొనిచ్చింది. చాలాఏండ్లు సాధన చేశాడు. గెలుపు కోసం ఎదురుచూశాడు. అప్పులు చేశాడు. కానీ గెలుపు రాలేదు. ఇంతకంటే ముందుకు పోలేను అనే నిరాశలో ఆర్చరీని పూర్తిగా వదిలేశాడు. ఆర్చరీ అంటే విల్లుని ఎక్కుపెట్టి తథేకంగా చూస్తూ గురి కుదర్చడమే కాదు. ఏండ్లపాటు సాధన చేయాలి. గెలుపు కోసం ఎదురు చూడాలి. పేదరికంలో ఉన్న సాహిల్ ఎక్కువ కాలం ఎదురుచూడలేక పోయాడు. విల్లుని వదిలేశాడు. కోచ్, సహచరులు, కుటుంబం తనను ప్రోత్సహించింది. వాళ్లందరి ప్రోత్సాహంతో అకాడమీలో తనను తాను మెరుగులు దిద్దుకుంటూ పోయాడు. తన నగలు అమ్మి విల్లుని చేతికి ఇచ్చిన తల్లికి ఆ కొడుకు ఆసియా క్రీడల నుంచి రెండు బంగారు పతకాలు కానుకగా తెచ్చాడు. కాంపౌండ్ ఆర్చరీ పురుషుల జట్టు, కాంపౌండ్ ఆర్చరీ మిక్స్‌డ్ విభాగంలో బంగారు పతకాలు గెలవడమే కాదు లాస్ ఏంజెల్స్‌లో జరగబోయే ఒలింపిక్స్‌కి అర్హత సాధించాడు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్గొండ జిల్లా శాఖలో పారదర్శకత ఏది..

- 12 ఏళ్లుగా ఎన్నికలు నిర్వహించకపోవడంపై సమగ్ర
- విచారణ జరపాలి
- సభ్యత్వాలు, ఆస్తులు, ఆదాయ వివరాలను బహిర్గతం చేయాలి
- పాలకూరి రవి గౌడ్ కంటెస్టెంట్ ఎంపీ నల్గొండ పార్లమెంట్ ఇండిపెండెంట్

**నల్గొండ-- అక్టోబర్ 10 (తరంగాలు):** నల్గొండ జిల్లా కేంద్రంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ వ్యవహారాలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, సంస్థలో జరుగుతున్న పరిణామాలపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని పాలకూరి రవి గౌడ్ కోరారు.

రెడ్ క్రాస్ మాజీ చైర్మన్ పుల్లెంల వెంకటనారాయణ గౌడ్ గారు వెల్లడించిన అంశాలు ఆలోచించాల్సిన అవసరాన్ని కల్పిస్తున్నాయని రవి గౌడ్ పేర్కొన్నారు. సేవా కార్యక్రమాలే ప్రధాన లక్ష్యంగా పనిచేయాల్సిన సంస్థలో పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజాస్వామ్య విలువలు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు.

12 ఏళ్లుగా ఎన్నికలు నిర్వహించకపోవడంపై సమాధానం చెప్పాలిరెండేళ్లకోసారి ఎన్నికలు జరగాల్సి ఉండగా, గత 12 ఏళ్లుగా ఎన్నికలు నిర్వహించలేదన్న ఆరోపణలు తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఒక ప్రజాసేవా సంస్థ కొద్దిమంది చేతుల్లోనే కొనసాగుతున్నట్లయితే, ప్రజాస్వామ్యానికి అర్థం ఏమిటని పాలకూరి రవి గౌడ్ ప్రశ్నించారు. ఎన్నికలు ఎందుకు జరగలేదు? వాటిని నిర్వహించాల్సిన బాధ్యత ఎవరిది? అనే అంశాలపై సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరారు. సభ్యత్వాల ప్రక్రియలో పారదర్శకత ఎక్కడకొత్త సభ్యత్వాల నమోదు సమయంలో బహిరంగ ప్రకటనలు ఇచ్చారా పత్రికలు, మీడియా ద్వారా ప్రజలకు సమాచారం అందించారా అర్హులైన ప్రతి ఒక్కరికీ సభ్యత్వం పొందే అవకాశం కల్పించారా అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉందన్నారు. సేవ చేయాలనే ఆసక్తి ఉన్న పేదలు, బీసీలు, ఇతర వెనుకబడిన వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత సంస్థపై ఉందని పేర్కొన్నారు. సభ్యత్వాల నమోదుకు సంబంధించిన నిబంధనలు, జాబితాలు, ఎంపిక విధానాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

### ఆస్తులు, ఆదాయం, ఖర్చులపై శ్వేతపత్రం విడుదల చేయాలి



ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్గొండ జిల్లా శాఖకు ప్రస్తుతం ఎంత ఆస్తి ఉంది ఏయే స్థిరాస్తులు ఉన్నాయి సంస్థకు వచ్చే వార్షిక ఆదాయం ఎంత? ఇప్పటివరకు చేపట్టిన నిర్మాణాలు, కొనుగోళ్లు, ఇతర ఖర్చులు ఎంత అనే వివరాలను ప్రజలకు తెలియజేయా లని పాలకూరి రవి గౌడ్ కోరారు.

గవర్నర్ ద్వారా కుట్టుమిషన్ల పంపిణీతో పాటు నిర్మాణాలు, కొనుగోళ్ల వ్యవహారాల్లో కమీషన్లు ఉన్నాయంటూ ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో, వాటి వా స్త వా ల ను స ం బ ం ధి త అధికారులు నిష్పక్షపాతంగా పరిశీలించాలని అన్నారు. ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, అవాస్తవాలైతే అధికారిక వివరాలతో ప్రజలకు స్పష్టత ఇవ్వాలని పేర్కొన్నారు.

### కలెక్టర్, ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలి

నల్గొండ జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ రాష్ట్ర మరియు సంబంధిత ఉన్నతాధికారులు ఈ వ్యవహారాన్ని నిర్లక్ష్యం చేయకుండా సమగ్రంగా పరిశీలించాలని కోరారు. సంస్థ ఆర్థిక లావాదేవీలు, సభ్యత్వాల నమోదు, ఆస్తుల నిర్వహణ, సేవా కార్యక్రమాల అమలుపై అవసరమైన రికార్డులను పరిశీలించి వాస్తవాలను వెల్లడించాలని సూచించారు. నల్గొండ క్లబ్ వ్యవహారాలతో పోలుస్తూ వ్యక్తమవుతున్న అనుమానాలు సహా అన్ని అంశాలపై ఆధారాలతో కూడిన స్పష్టత ఇవ్వాలని అన్నారు.

రెడ్ క్రాస్ ప్రజల కోసం పనిచేయాలి.. కొందరి ఆధిపత్యం కోసం కాదు

రెడ్ క్రాస్ సొసైటీ అనేది ప్రజలకు సేవ చేయాల్సిన సంస్థ. అది ఏ ఒక్క వర్గానికో, కొద్దిమంది వ్యక్తులకో పరిమితం కాకూడదు. సమాజంలోని అన్ని వర్గాలకు, ముఖ్యంగా పేదలు, బీసీలు, అణగారిన వర్గాలకు సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కల్పించాలని పాలకూరి రవి గౌడ్ పేర్కొన్నారు. సేవ పేరుతో నడిచే సంస్థలో పారదర్శకతకు తావులేకపోతే ప్రజల్లో అనుమానాలు పెరుగుతాయని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందని అన్నారు. కాబట్టి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నల్గొండ జిల్లా శాఖలో ఎన్నికల నిర్వహణ, సభ్యత్వాల నమోదు, ఆస్తులు, ఆదాయం, ఖర్చులు, కుట్టుమిషన్ల పంపిణీ తదితర అంశాలపై సమగ్ర విచారణ జరిపి, నివేదికను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేస్తున్నాను. సంస్థను వ్యక్తిగత ఆధిపత్యాలకు అతీతంగా ప్రజాసేవా మార్గంలో నడిపించేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి.

**విడుదల: పాలకూరి రవి గౌడ్**

**కంటెస్టెడ్ ఎంపీ ఇండిపెండెంట్, నల్గొండ పార్లమెంట్**

## డిసెంబర్ 5న ఐఓఏ ఎన్నికలు

న్యూఢిల్లీ: భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ) నూతన కార్యవర్గానికి డిసెంబర్ 5న ఎన్నికలు జరగనున్నాయి. ఢిల్లీ, ఛండీగఢ్ మాజీ ఎన్నికల కమిషనర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవను రిటర్నింగ్ ఆఫీసర్‌గా నియమిం చారు. ఈ ఎన్నికలు భారత క్రీడా రంగంలో సుపాలన, పారదర్శకతకు కీలక మైలురాయి అని ఐఓఏ అధ్యక్షురాలు పీటీ ఉష పేర్కొన్నారు. నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ యాక్ట్-2025 నిబంధనల ప్రకారం నవంబర్ 3న అథ్లెట్స్ కమిషన్ ఎన్నికలతో ఈ ప్రక్రియ ప్రారంభం కానుంది.

## ఇతరుల జీవితాలపై కామెంట్స్ చేయడానికి మీరెవరు.. మృణాల్ ఠాకూర్ సీరియస్

సినీ తారల వ్యక్తిగత జీవితాలు, దుస్తులు, రూపురేఖలపై సామాజిక మాధ్యమాల్లో విమర్శలు చేయడం ఈ మధ్యకాలంలో ఎక్కువైంది. ముఖ్యంగా హీరోయిన్లు ఎదుర్కొంటున్న బాడీ షేమింగ్, ఆన్‌లైన్ ట్రోలింగ్‌పై పలువురు సినీ ప్రముఖులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా బాలీవుడ్ నటి, 'సీతారామం' ఫేమ్ మృణాల్ ఠాకూర్ కూడా ఇదే అంశంపై ఘాటుగా స్పందించారు. కత్రినా కైఫ్, కృతి సనన్‌లను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న విమర్శలను తప్పుబడుతూ, ఇతరుల వ్యక్తిగత ఎంపికలను గౌరవించాలని హితవు పలికారు. తన తాజా చిత్రం 'పూజా మేరీ జాన్' ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మృణాల్ ఠాకూర్ ఆన్‌లైన్ ట్రోలింగ్ గురించి మాట్లాడారు. ప్రతి ఒక్కరికీ తమ జీవితాన్ని తమకు నచ్చిన విధంగా గడిపే హక్కు ఉంటుందని, ఇతరుల వ్యక్తిగత నిర్ణయాలను విమర్శించే అధికారం ఎవరికీ లేదని ఆమె అభిప్రాయపడ్డారు. కత్రినా కైఫ్, కృతి సనన్ వంటి నటీమణులు సినిమా రంగానికి ఎంతో సేవ చేశారని, అంతర్జాతీయ స్థాయిలోనూ గుర్తింపు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. వారి విజయాలను, కష్టాన్ని మరిచిపోయి చిన్న చిన్న విషయాలపై విమర్శలు చేయడం సరికాదని అన్నారు. ప్రతి అంశంలోనూ ఇతరులను తప్పుపట్టడం మానుకోవాలని, సోషల్ మీడియాలో కొందరి ప్రవర్తన చూస్తుంటే జనాలకు పిచ్చి పట్టినట్టుగా అనిపిస్తోందని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఇటీవల కత్రినా కైఫ్ ఓ వేడుకలో పాల్గొన్న ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఆ ఫొటోల్లో ఆమె శారీరక రూపురేఖలపై కొందరు నెటిజన్లు అనుచిత వ్యాఖ్యలు చేశారు.